మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలి

- మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పదవ తరగతి పరీక్షలు
- మహబూబ్‌నగర్ జిల్లాలో 60 పరీక్ష కేంద్రాల ఏర్పాటు
- సమీక్ష నిర్వహించిన ఇంఛార్జ్ కలెక్టర్ మధుసూదన్ నాయక్



సమీక్ష సమావేశంలో మాట్లాడుత్ను ఇంఛార్జ్ కలెక్టర్ మధుసూదన్ నాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** జిల్లాలో మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఇంచార్జి కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్లు (సి.ఎస్), డిపార్ట్మెంటల్ అధికారులు (డి.ఓ)లకు ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జి కలెక్టర్ మధుసూదన్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్.ఎస్.సి పరీక్షల నిర్వహణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. పరీక్షలను ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా, పారదర్శకంగా నిర్వహించే బాధ్యత సి.ఎస్., డి.ఓలపై ఉందన్నారు. అందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు సమగ్రంగా పూర్తి చేసి, 10 వ తరగతి పరీక్షలను సజావుగా పూర్తి చేసి రాష్ట్రంలోనే మహబూబ్‌నగర్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని 60 పరీక్షా కేంద్రాలకు చెందిన చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లావిద్యాశాఖ అధికారి పరీక్షల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించబడతాయని తెలిపారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులను హాల్ టికెట్ , అవసరమైన స్టేషనరీతో మాత్రమే అనుమతించాలని, పూర్తిస్థాయి తనిఖీ అనంతరం కేంద్రంలోకి ప్రవేశం కల్పించాలని ఆదేశించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి 5 నిమిషాల వరకు ఆలస్యంగా వచ్చినా లోనికి అనుమతించవొచ్చని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాలను పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందు సీసీ టీవీ నిఘాలోనే తెరవాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీటి సదుపాయం, మరుగుదొడ్ల ఏర్పాటు, ఏ.ఎన్.యంల చేత మెడికల్ డెస్క్ ఏర్పాటు చేయాలని, తరగతి గదుల్లో సరిపడా టేబుళ్లు, కుర్చీలు, తగిన వెలుతురు, గాలి ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షలను పారదర్శకంగా, ఎటువంటి సంఘటనలకు తావు ఇవ్వకుండా నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల వద్ద భారత న్యాయ సంహిత (బిఎన్ఎస్) సెక్షన్ 163, సీఆర్‌పీసీ సెక్షన్ 144 అమలు చేయబడుతుందని స్పష్టం చేశారు. సెల్‌ఫోన్లు కానీ, ఏ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కానీ పరీక్షా కేంద్రాల్లో అనుమతించబడవని తెలిపారు. ప్రతి కేంద్రంలో క్లాక్ రూమ్ ఏర్పాటు చేసి, విద్యార్థులు, సిబ్బంది తమ వెంట తీసుకువచ్చే బ్యాగులు, పుస్తకాలు, సెల్‌ఫోన్లను ఎటువంటి రుసుము లేకుండా భద్రపంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షల కాలంలో పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలనుమూసివేయాలని సూచించారు. పోలీస్, రెవెన్యూ, విద్యాశాఖల సమన్వయంతో నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మకంగా గుర్తించిన కేంద్రాలను ఈబృందాలు నిరంతరం పర్యవేక్షిస్తాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ కమలాకర్, సి.యం.ఓ సుధాకర్ రెడ్డి, ఎ.యం.ఓ డి. శ్రీనివాస్, ఇతర సంబంధిత అధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# డిఫెన్సివ్ డ్రైవింగ్‌తో సురక్షిత ప్రయాణం

- ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి ధరించాలి
- ఓవర్ స్పీడ్ ట్రిపుల్ రైడింగ్ చేయొద్దు
- యువతకు అవగాహన కల్పించిన ఎస్పీ డి.జానకి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** డిఫెన్సివ్ డ్రైవింగ్ అనేది ప్రమాదాలను ముందుగానే ఊహించి జాగ్రత్తగా డ్రైవింగ్ చేయడం అని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి తలపెట్టిన అర్రైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం మహబూబ్‌నగర్ లోని వాసవి డిగ్రీకళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా ఎస్పీ డి.జానకి యువతను ఉద్దేశించి రోడ్డు భద్రతపై సమగ్ర అవగాహన కల్పించారు. యువతలో సరైన అవగాహన ఉంటే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, సమాజం మొత్తం సురక్షితదిశగా ముందుకు సాగుతుందని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో చుట్టూ ఉన్న పరిస్థితులను గమనించడం, ఇతరుల తప్పిదాలను ముందుగానే అంచనా వేయడం, వేగ నియంత్రణలో ఉంచడం, సురక్షిత దూరం పాటించడం వంటి అలవాట్లు ప్రాణాలను కాపాడతాయని తెలిపారు. మొబైల్ ఫోన్



విద్యార్థులతో ఎస్పీ జానకి

వినియోగం, అలసట లేదా నిద్రాహార స్థితిలో డ్రైవింగ్ చేయడం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు, వెనుక ప్రయాణికులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ స్ట్రాప్ సరిగా బిగించుకోవాలని సూచించారు. కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్ బెల్ట్ ధరించడం ద్వారా ప్రమాద సమయంలో ప్రాణరక్షణ పొందవచ్చని చెప్పారు. ఓవర్ స్పీడ్, ట్రిపుల్ రైడింగ్, నిర్లక్ష్య డ్రైవింగ్ వంటి అలవాట్లు యువత ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయని ఆమె పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం శిక్షార్హ నేరమే కాకుండా ప్రాణాలకు ప్రమాదకరమని, స్పందన వేగం తగ్గి ప్రమాదాల అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, స్టాప్ లైన్ దాటకపోవడం, జీబ్రా క్రాసింగ్ వద్దపాదచారులకు మార్గం ఇవ్వడం వంటి నియమాలు ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. భారీ వాహనాల సమీపంలో ప్రయాణించేటప్పుడు బ్లైండ్ స్పాట్స్‌ను గుర్తుంచుకోవాలని, ఎడమవైపు నుంచి ఓవర్‌టేక్ చేయకూడదని, ముందుకు అకస్మాత్తుగా ప్రవేశించవద్దని చెప్పారు. పాఠశాలలు, మార్కెట్లు, కాలనీలు వంటి ప్రాంతాల్లో వేగం తగ్గించి పిల్లలు, వృద్ధులు రోడ్డు దాటేటప్పుడు సహాయం -మిగతా4లో..

# మద్వార్ గ్రామస్తుల ఐక్యత

## ఇతర గ్రామాలకు స్ఫూర్తిదాయకం

- రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డా.వాకిటి శ్రీహరి
- కళ్యాణ మంటప నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి



కళ్యాణ మంటప నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి

**మక్తల్ టౌన్, ఫిబ్రవరి28 ప్రభాతవార్త:** మక్తల్ మండలంలోని మాద్వార్ గ్రామస్తుల ఐక్యత ఇతర గ్రామాలకు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డా.వాకిటి శ్రీహరి అన్నారు. గ్రామస్తులంతా కలిసి సొంతంగా రూ.70 లక్షల వ్యయంతో కళ్యాణ మంటప నిర్మాణానికి పూనుకోవడం అభినందనీయమని అన్నారు. గ్రామస్తులను ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. రూ.70 లక్షల అంచనాతో కళ్యాణ మండపం నిర్మాణానికి పూనుకోవడమే కాకుండా రూ.48 లక్షల నగదుతో మండప నిర్మాణానికి శ్రీకారం చుట్టడం ఎంతో అభినందనీయం అన్నారు. మహాద్వార్ గ్రామ శివారులోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి శ్రీ గట్టు తిమ్మప్పస్వామి దేవాలయం వద్ద నిర్మించనున్న కళ్యాణ మంటప నిర్మాణానికి వేదమంత్రోచ్ఛరణల మధ్య గ్రామ సర్పంచ్ డా.శ్రీనివాస్ రెడ్డితో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అందరి సౌకర్యం కోసం దేవాలయం వద్ద కళ్యాణమండపం నిర్మాణానికి రూ.70 లక్షలు స్థానికులు సిద్ధం చేసుకోవడం జరిగిందన్నారు. పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. సొంతంగా కళ్యాణ మంటపం నిర్మాణానికి పూనుకున్న గ్రామస్తులను మంత్రి అభినందించారు. అలాగే గ్రామ ప్రజలు గ్రామం నుండి గుట్ట వరకు సిసి రోడ్డు కోరగా వచ్చే సంవత్సరం శ్రీగట్టు తిమ్మప్ప బ్రహ్మోత్సవాల వరకు సీసీరోడ్డు నిర్మించి -మిగతా4లో..

# సమన్వయంతో పని చేద్దాం

- ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం
- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కుష్బూ గుప్తా



బాధ్యతలు చేపడుతున్న కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా నూతన కలెక్టర్‌గా కుష్బూ గుప్తా శనివారం కలెక్టరేట్ ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కుష్బూ గుప్తాను కలెక్టర్ ఛాంబర్‌లో స్థానిక సంస్థల ఇంచార్జి కలెక్టర్ మధుసూదన్ నాయక్, గృహ నిర్మాణ శాఖ పిడి ఉపేందర్ రెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, డిపిఆర్ఓ శ్రీనివాస్, డిఎస్ఓ గంప శ్రీనివాస్, పౌరసరఫరాల శాఖ డిఎం.రవి నాయక్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఏ.ఓ.సువర్ణ రాజ్, ఇస్రా నాయక్, జిల్లా అధికారులు, కలెక్టరేట్‌సిబ్బందిమర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, పుష్ప గుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ అధికారులనుద్దేశించి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం, జిల్లా అభివృద్ధికి కలసికట్టుగా పనిచేయాలని అన్నారు.

# మూడు నెలల బాలుడు అనుమానాస్పద మృతి



**బిజినేపల్లి, ఫిబ్రవరి28 ప్రభాతవార్త:** పాలెం గ్రామంలో శనివారం తెల్లవారు జామున మూడు నెలల బాలుడు అనుమానాస్పద మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. అదే గ్రామానికి చెందిన నాగయ్య నర్సమ్మ దంపతులు తమ కూతురు నీలమ్మను పానగల్ మండలం శాఖాపూర్ గ్రామానికి చెందిన నరేందర్ కు ఇచ్చి వివాహం చేశారు. భార్యాభర్తలమధ్య విభేదాలు ఉండడంతో కొంతకాలంగా పుట్టింట్లోనే ఉండి జీవనం సాగిస్తుంది. భర్తతోపాటు అత్తింటి వారు శుక్రవారం ఇంటికి తీసుకు వెళ్ళేందుకు పంచాయతీ పెట్టి తిరిగి వెళ్లారు. నీలమ్మ తల్లిదండ్రులతో పాటు ఆరుబయట నిద్రించి రాత్రి వేళ ఇంట్లోకి వెళ్లి తన మూడు నెలల పసికందుతోపాటు నిద్రించినట్లు వివరించింది. తెల్లవారు జామున రెండు గంటల ప్రాంతంలో లేచి చూడగా తన బిడ్డ కనిపించకపోవడంతో కేకలు వేస్తూ తన పెద్దమ్మ చిన్నమ్మ కు సమాచారం అందించి బాబు కోసం చుట్టుపక్కల వెతికినట్లు వివరించారు. నీటిలో బాలుడు మృతదేహం లభ్యం కావడంతో మూడు నెలల పసికందును తన భర్త నరేందర్ అత్తింటివారే నీటి తొట్టిలో వేసి చంపి ఉంటారని అనుమానం వ్యక్తం చేసింది. ఈ సంఘటనపై సమాచారంఅందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మూడు నెలలపసికందు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తునట్లు ఎస్సై కే శ్రీనివాస్ తెలిపారు.



నీటి తొట్టిలో శవమై తేలుతున్న మూడు నెలల బాలుడు

# ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులను పరిశీలిస్తున్న కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్

**గద్వాల ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను శనివారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటర్ పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షలకు హాజరైన విద్యార్థుల వివరాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, వాటి పనితీరు, సిట్టింగ్ ఏర్పాట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ల పర్యవేక్షణ తదితర అంశాలపై పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్లు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు, ఇన్విజిలేటర్లు మరియు ఇతర సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లోనూ పుస్తకాలను, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకుండా ప్రతి ఒక్కరికి తనిఖీలు నిర్వహించాకే ఆయా పరీక్ష హాల్స్‌లోకి పంపించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఉండాలన్నారు. వైద్య సిబ్బంది పరీక్షలు ముగిసే వరకు ఆయా పరీక్షా కేంద్రాల వద్ద అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక చికిత్స చేసేందుకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రశ్నాపత్రాలు, పరీక్ష అనంతరం జవాబుపత్రాలు సహా అన్ని గోప్యమైన (కాన్ఫిడెన్షియల్) పత్రాలను నిబంధనల ప్రకారం భద్రతా ప్రమాణాలు పాటిస్తూ 9 సురక్షితంగా రవాణా చేయాలని ఆదేశించారు. అనంతరం పరీక్షలు రాస్తున్న అభ్యర్థులకు పరీక్షా కేంద్రంలో కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా తగిన మౌలిక సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని పరీక్షల సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, ఆయా పరీక్షా కేంద్రాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి అభివృద్ధి లక్ష్యంగా మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ముందడుగు

- మంత్రులు, ఎంపీ , ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులతో వరుస భేటీలు

**కల్వకుర్తి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ అహర్నిశలు శ్రమిస్తున్నారు. శనివారం హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిశారు. కల్వకుర్తి పట్టణంలో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించి, మౌలిక సదుపాయాల కల్పనలో కల్వకుర్తిని ఆదర్శంగా నిలపాలనే సంకల్పంతో ఆయన రాజకీయ మరియు ప్రభుత్వయంత్రాంగంతోసమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు.

**అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి :** కల్వకుర్తి పట్టణ అభివృద్ధికి అవసరమైన నిధుల సమీకరణ మరియు పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల పూర్తి కోసం చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ఇటీవలే కీలక నేతలను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని భూ సమస్యలు మరియు పట్టణ అభివృద్ధికి అవసరమైన ప్రత్యేక నిధుల గురించి చర్చించారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి దృష్టికి స్థానిక సమస్యలను తీసుకెళ్లి, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా పట్టణానికి గరిష్ట ప్రయోజనం చేకూరేలా చొరవ చూపాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మార్గదర్శకత్వంలో వార్డుల వారీగా ఉన్న సమస్యలను గుర్తిస్తూ, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల నిర్మాణం మరియు తాగునీటి సౌకర్యాల మెరుగుదలకు కృషి చేస్తున్నారు. ప్రజల పక్షాన నిరంతర పోరాటం కేవలం



మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

అధికారులను కలవడమే కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల అవసరాలను తెలుసుకుంటూబృంగి రత్నమాల ఆనంద్ కుమార్ నిరంతరం అందుబాటులో ఉంటున్నారు. నాయకత్వం అంటే కేవలం పదవి కాదని, ప్రజల కోసం చేసే సేవ అని నిరూపిస్తున్నారు. కల్వకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధి చెందడమే నా లక్ష్యమని, మంత్రి వర్యులు, ఎంపీ మరియు ఎమ్మెల్యేల సహకారంతో పట్టణ రూపురేఖలు మార్చడానికి నా వంతు కృషి చేస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కల్వకుర్తి ఒక మోడల్ మున్సిపాలిటీగాఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, కౌన్సిలర్ రామరాజు, మాజీ కౌన్సిలర్లు గోరటి శ్రీనివాసులు, చిన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు శాశ్వతం కాదు

- పోలీసులు నిస్పక్షపాతంగా వ్యవహరించాలి
- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



అచ్చంపేట బల్మూర్ ప్రధాన రహదారిలోని పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టిన బిజెపి కార్యకర్తలు

**ఉప్పునుంతల, ఫిబ్రవరి28 ప్రభాతవార్త:** ప్రభుత్వాలు శాశ్వతం కాదని స్థానిక పోలీసులు పక్షపాత ధోరణి లో ప్రవర్తించ వద్దని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. శనివారం బల్మూరు మండల కేంద్రంలో ఉప సర్పంచ్ అనంత సీతారాం రెడ్డి అరెస్టుకు నిరసనగా నిర్వహించిన రాస్తారోకో కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు శాశ్వతం కాదని న్యాయం, ధర్మం కోసం పోరాటం కొనసాగిస్తామని అధికార పక్షానికి వత్తాసు పలుకుతూ బిజెపి కార్యకర్తలను అణిచివేయాలని చూస్తే ఊరుకోమని ఆయన హెచ్చరించారు. మండల కేంద్రానికి చెందిన ఉపసర్పంచ్ అనంత సీతారాంరెడ్డి ప్రజల పక్షాన ఉండడంతో అధికార పక్ష నేతలు చేస్తున్న అరాచకాలను అడ్డుకోవడానికి వెళ్లిన ఉపసర్పంచ్ సీతారాంరెడ్డిపై అక్రమ కేసులు బనాయించడం సరికాదని, ఉమామహేశ్వర ప్రాజెక్టు పేరిట నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోవాలని అండగా నిలిచిన ఉప సర్పంచ్ పై అక్రమ కేసులు, జైలు పాలు చేయడం రాజకీయ విరుద్ధమని ఆయన అన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక బిజెపి కార్యకర్తలపై ఉక్కు పాదం మోపాలనిప్రయత్నిస్తే ఎదుర్కోవడానికి బిజెపి వెనుకాడదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అచ్చంపేట బల్మూరు ప్రధాన రహదారిలోని పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. దీంతో వాహనాలు భారీగా నిలిచి పోయాయి. అనంతరం అచ్చంపేట పోలీస్ డివిజన్ -మిగతా4లో..

# గొప్ప క్రీడాకారుడు అమృత లింగం

పోలేపల్లిలో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎంపీ డీకే అరుణ



వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ డీకే అరుణ

**జడ్చర్ల, ఫిబ్రవరి28 ప్రభాతవార్త:** రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడాకారుడు స్వర్గీయ సదా అమృత లింగం ప్రథమ వర్ధంతి సందర్భంగా స్మారకార్థం మహబూబ్‌నగర్ జిల్లాజడ్చర్ల మండలం పోలేపల్లి జడ్పీహెచ్ఎస్ గ్రౌండ్‌లో వాలీబాల్ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, యాటరామకృష్ణ, మల్లెబోయినపల్లి సర్పంచ్ చికూరు శేఖర్ ఎంపీ డీకేఅరుణను శాలువాతో సన్మానించి, మెమెంటోను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన గొప్ప క్రీడాకారుడు అమృత లింగం చిన్న వయస్సులో అకాల మరణం చెందారని, వారి స్మారకార్థం ఈ టోర్నమెంట్ నిర్వహిస్తునందుకు వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. దేశ ప్రతిష్టను పెంచుతూ క్రీడాకారులను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఖేలో ఇండియా కార్యక్రమం తీసుకొని నూతన ఉత్తేజాన్ని యువతలో నింపుతున్నారని పేర్కొన్నారు.

# సొంతింటి కల నెరవేర్చిన ఎమ్మెల్యే



ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

**దేవరకద్ర, ఫిబ్రవరి28 ప్రభాతవార్త:** పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి మరోసారి ప్రజల మన్ననలు గెలుచుకున్నారు. దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో లాల్కోట శిరీష, కురువ లక్ష్మమ్మ, కురువ నరసమ్మల ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి, తమ సొంతింటి కల నెరవేర్చిన ఎమ్మెల్యే జిఎంఆర్‌కి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తమ కుటుంబం తరఫుననూతన వస్త్రాలు అందజేశారు. తదనంతరం కోర్టు భవనాన్ని దేవరకద్ర ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మున్సిపల్ చైర్మన్ కొండ దమయంతి గోవర్ధన్ రెడ్డి, ఆది హనుమంత్‌రెడ్డి, ఫారూఖ్ అలీ, సాయిలు, గోపాల్, మహమూద్, ముఖ్య నాయకులు కార్యకర్తలు కవితలు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధికి సైన్స్ వెన్నుముక

## జిల్లా విద్యాశాఖాధికారి డా. గోవిందరాజు



సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థుల ఆవిష్కరణలను తిలకిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి డా. గోవిందరాజు

**నారాయణ పేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని కృష్ణ గోకులం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా చిన్నారులు నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌ను -4లో..

## జిల్లా న్యాయమూర్తిని కలిసిన కలెక్టర్



**గద్వాల ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** గద్వాలలోని కోర్టు సముదాయాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ జడ్జి, అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి (ఎఫ్ఏసి) ఎస్. రవికుమార్ ను ఆయన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. జోగులాంబ గద్వాల జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన రిజ్వాన్ బాషాషేక్‌కు ఈ సందర్భంగా న్యాయమూర్తి రవికుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

**కోయిలకొండ ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లను ప్రవేశపెట్టి ఆదుకోవడం జరుగుతుందని కోయిలకొండ మండలం పెరికివీడు గ్రామ మాజీ సర్పంచ్ ధన్వాల్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలోని నిరు పేద ప్రజలకు అండగా ఉండి ఆదుకోవడం జరుగుతుందన్నారు. రెండవ విడతలో అర్హులైన ప్రతి ఒక్కరికి మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం ప ర్ణిక రెడ్డి సిద్ధంగా ఉందన్నారు. ఇండ్లు రాలేదని ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి శశి వర్ధన్, గ్రామ ఉప సర్పంచ్ ఏడుకొండలు, గ్రామ మాజీ ఎంపీటీసీ శ్రీను నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భీమ్లా నాయక్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అక్షరలో ఆకట్టుకున్న సైన్స్ డే

### విద్యార్థులను అభినందించిన కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి



విద్యార్థులను అభినందిస్తున్న కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి

**జడ్చర్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జడ్చర్ల లోని అక్షరపాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశ ప్రముఖ శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ శాస్త్రీయ ఆవిష్కరణలను స్మరించుకుంటూ జరుపుకొనే జాతీయ సైన్స్ దినోత్సవం విద్యార్థుల్లో శాస్త్రంపై ఆసక్తిని పెంపొందించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. శాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానం దేశ అభివృద్ధికి ముఖ్యమైన సాధనమని, విద్యార్థులు చిన్నప్పటినుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవ ర్చుకోవాలని సూచించారు. కౌన్సిలర్ విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలు గా ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే పాఠశాలఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. కార్యక్రమం లోపాఠశాలకరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## మాంటెస్సోరిలో ఘనంగా వార్షికోత్సవం



యుకెజి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేసిన దృశ్యం

**జడ్చర్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** జడ్చర్ల పట్టణంలోని మాంటెస్సోరి హైస్కూల్‌లో శనివారం వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు రెజి టీచర్, షీబా టీచర్‌లు ముఖ్య అతిథులను ఆహ్వానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థినీ, విద్యార్థులు

**దేవరకద్ర, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం గురకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ గా శివాని, డిప్యూటీ కలెక్టర్ శిరీష, డిఈఓగా వైష్ణవి, డిప్యూటీ డీఈవోగా ఎం.అశ్విని, ఎంఈఓ గా మహేశ్వరి, ఎయంఓగా సుక్కమ్మ, సీఎంఓగా అశ్విని, ఎంపీడీవోగా స్వప్న, సీఈవోగా మానస, సిహెచ్ఎంగా చరణ్, మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా నిర్వహణ బాధ్యతలు నిర్వహించారు. బోధనఅంశంలో ప్రతిభా కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమనాథ్, ఉపాధ్యాయ బృందం బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు ఎండి నజీర్‌పాషా, మేరోలిన్, రమేష్, పవన్‌కుమార్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలివితేటలకు వేదిక

### - మా పాఠశాల విద్యార్థుల సైన్స్ ఫెయిర్

**నారాయణ పేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా ఊట్కూరు మండల కేంద్రం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉర్దూ మీడియంలో జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా సైన్స్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ సుమారు 30 రకాల సైన్స్ ప్రదర్శనలు రూపొందించారు. వివిధ శాస్త్రీయ అంశాలపై వారు తయారు చేసిన నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి మాధవి సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించి వారి ప్రతిభను ప్రశంసించారు. ఉపాధ్యాయుల కృషిని కూడా ఆమెఅభినందించారు. కార్యక్ర మంలో పిఆర్‌టియు టిఎస్ మండల అధ్యక్షులు కోరం గోవర్ధన్, ప్రధానోపాధ్యాయులు గుర్నాథ్, ఫజల్ అహ్మద్‌తదితరులు పాల్గొన్నారు వారు విద్యార్థుల ఆవిష్కరణలను ఆసక్తిగా వీక్షించి ప్రోత్సహించారు. భవిష్యత్తులో ఈ విద్యార్థులు మంచి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుఅబ్దుల్ సలాం, ఉపాధ్యాయ బృందం కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించారు. ఈసైన్స్ ఫెయిర్‌విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు దోహదపడింది.

## ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్ ఆవిష్కరణలు



**నవాబుపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** సైన్స్ ఫెయిర్ నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందుతుందని సిద్ధార్థ స్కూల్, చైతన్య స్కూల్ ప్రిన్సిపల్‌లు తెలిపారు. నవాబు పేట మండల కేంద్రంలోని చాణక్య హై స్కూల్, సిద్ధార్థ పాఠశాలలో శనివారం సైన్స్ ఫెయిర్‌ను నిర్వహించారు. మిసైల్ మెన్ ఆఫ్‌గా పేరు పొందిన ఏపీజే అబ్దుల్‌కలాంను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. ఉన్నత విద్యను అభ్యసించి భావి భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చదువు తోనే సమాజంలో మనిషికి గుర్తింపు ఉంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వంద శాతం ఫలితాలతో సత్తా చాటాలి

**● గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్**



విద్యార్థుల ప్రదర్శనలను తిలకిస్తున్న కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్

**గద్వాల ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభ చాటి వంద శాతం ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గద్వాల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలను కలెక్టర్ తిలకించారు. మిల్లెట్స్ తో పాటు ఇతర పౌష్టి కాహారంతో కూడిన ఫుడ్ ఫెస్టివల్ ను తిలకించి విద్యార్థులను ప్రశంసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదివి పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని పేర్కొన్నారు. పరీక్షల భయం లేకుండా మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవడానికి విద్యార్థులు ప్రశాంతంగా చదువుకోవాలన్నారు. వెనుకబడిన సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టి ఏకాగ్రతతో చదివితే మంచి మార్కులు పొందేందుకు అవకాశం ఉందన్నారు. పరీక్షల సమయంలో తగినంత నిద్రపోవడమే కాక పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. గత పరీక్షల్లోని ప్రశ్నాపత్రాలను పరిశీలించి పునశ్చరణ చేసుకుంటే పరీక్షలపై మంచి అవగాహన వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు జహురుద్దీన్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# రక్తహీనత నివారణ కోసం ప్రతి విద్యార్థికి హిమగ్లోబిన్ పరీక్షలు

**విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యంగా వంద రోజుల ప్రత్యేక కార్యక్రమం**

**మిషన్ వంద పేరుతో ప్రత్యేక కార్యక్రమం**

**జిల్లా వైద్య అధికారి డాక్టర్ సాయినాథ్‌రెడ్డి**



పోస్టర్ ఆవిష్కరిస్తున్న జిల్లా వైద్య అధికారి సాయినాథ్ రెడ్డి

**వనపర్తి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా మార్చి 2 నుండి జూన్ 9, 2026 వరకు వంద రోజుల పాటు హెల్త్ మిషన్‌వంద " పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాయినాథ్ రెడ్డి ప్రకటించారు. వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సాయినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్‌బిఎస్‌కె (రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం) బృందాలతో సమీక్షా సమావేశం, పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ వందరోజుల కార్యక్రమం లో భాగంగా, 6 నుండి 18 ఏళ్ల లోపు విద్యార్థులకు పోషకాహార లోపాలు, కంటి చూపు సమస్యలు, ఎదుగుదల లోపాలపై ప్రత్యేక స్క్రీనింగ్ నిర్వహిస్తారు. రక్తహీనత నివారణ కోసం ప్రతి విద్యార్థికి హిమోగ్లోబిన్ పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఐరన్ ఫోలిక్ యాసిడ్ సప్లిమెంట్స్ పంపిణీ చేస్తారు. దీనితోపాటు, విద్యార్థులలో మానసికఒత్తిడిని తగ్గించేందుకు 14416 టోల్‌ఫ్రీ నంబర్‌తో కూడిన టెలిమానస్ సేవలను అందుబాటులోకి తెచ్చారు. విద్యార్థులకు రుతుక్రమ పరిశుభ్రత, యోగా, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షణ నిచ్చే సిపిఆర్ విధానంపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ఆరోగ్య శాఖ విజన్ 2047 విధానానికి అనుగుణంగా ఈ వంద రోజుల ప్రచారాన్ని నాలుగు ప్రధాన దశల్లో చేపట్టను న్నారు. మొదటి 30 రోజుల్లో (దశ 1) మాతృ, శిశు, కిశోర, వృద్ధుల ఆరోగ్య సేవలపై దృష్టి సారిస్తారు. తదుపరి 31 నుండి 45 రోజుల్లో (దశ 2) క్యాన్సర్ సంరక్షణ, ఇతర అంటువ్యాధులు కాని వ్యాధుల (ఎన్‌సిడి) నివారణపై చర్యలు తీసుకుంటారు. 46 నుండి 75 రోజుల్లో (దశ3)అంటువ్యాధుల నియంత్రణ, ప్రజాఆరోగ్య సన్నద్ధతను పటిష్టం చేస్తారు. చివరి 76 నుండి 100 రోజుల్లో (దశ 4) ప్రజల అవసరాలకు అనుగుణంగా అనుకూలీకరించిన ఆరోగ్య సేవలను (కస్టమైజ్డ్ హెల్త్‌కేర్)అందిస్తారు. "జిల్లాలోని ప్రతి విద్యార్థికి, బలహీన వర్గాలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే మా ప్రథమ ప్రాధాన్యత. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఈ 100 రోజుల లక్ష్యాలను విజయవంతం చేయాలని డా. సాయినాథ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.పరిమళ, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. శ్రీనివాసులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రైస్‌మిల్ దుమ్ము ధూళితో చిన్నారుల ఆరోగ్యం ఛిద్రం

**గ్రామసభలో తల్లిదండ్రులు, కాలనీవాసుల ఆవేదన**



గ్రామసభలో అధికారులు, తల్లిదండ్రులు



**దేవరకద్ర, ఫిబ్రవరి28 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండలంలోని కాలనీలకు దగ్గరగా ఉన్న వెంకటేశ్వర రైస్ మిల్ నుండి ఎగిసిపడుతున్న దుమ్ము, ధూళి కారణంగా కాలనీలో నివసిస్తున్న చిన్నారులు అనారోగ్యానికి గురవుతున్నారని తల్లిదండ్రులు, కాలనీవాసులు, తీవ్రఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శనివారం కౌకుంట్ల మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ నరేష్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థ, గ్రామంలో పందులు, రైస్ మిల్లులో దుమ్ము ధూళి అనే అంశాలపై మాట్లాడడం జరిగింది. అందులో భాగంగా గ్రామంలోని రైస్‌మిల్ సమస్యగురించి కాలనీవాసులు, తల్లిదండ్రులు మాట్లాడుతూ మిల్లులో సరైన కాలుష్య నియంత్రణ చర్యలు లేకపోవడంతో దుమ్ము నేరుగా ఇళ్లలోకి చేరి, పిల్లల్లో శ్వాసకోశ సమస్యలు దగ్గు, ఎలర్జీలు, పెరుగుతున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం గ్రామ సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ వెంకటే శ్వర రైస్ మిల్ కౌకుంట్ల నుండి దుమ్ము ధూళి వస్తుంది. ఇది రాకుండా వెంకటేశ్వర రైస్ మిల్ చుట్టూగ్రీనరీ ఏర్పాటుఒక నెలలో ఏర్పాటు చేయాలని, శ్రీవెంకటేశ్వర రైస్ మిల్ నిర్వాహకులు రవికి గ్రామ పంచాయతీ నుండినోటీస్ ఇవ్వడం జరిగింది. ఇది ఒక నెలలో చేయ నిచో తెలంగాణ పంచాయతీ రాజ్‌చట్టం 2018 ప్రకారం మీపై ఎటువంటి చర్యలైన తీసుకునే అధికారం గ్రామపంచాయతీ కి ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కిషన్‌రావు, వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలి

**● మాజీ ఎంపీపీ బక్క నర్సప్ప డిమాండ్**

**దామరగిద్ద, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని దామరగిద్ద మండల భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ బక్క నర్సప్పడిమాండ్ చేశారు. యాసంగి వరినాట్లు పూర్తై రోజులు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా విడుదలలో జాప్యం చేయడం తగదని ఆయనవిమర్శించారు. మున్సిపల్ ఎన్నికల అనంతరం రైతుబంధు ఇస్తామని హడావుడిగా ప్రకటిం చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటివరకు తన మాట నిలబెట్టు కోలేదన్నారు. మొదట డిసెంబర్, ఆపై సంక్రాంతి, ఇప్పుడు మార్చి అంటూ రైతుబంధును వాయిదా వేస్తూ ప్రభుత్వం డ్రామాలు ఆడుతోందని తీవ్ర విమర్శలు గుప్పించారు. రైతుబంధు చెల్లించకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో రైతుల ఓట్ల కోసం ఒకసారి మాత్రమే రైతుబంధు ఇచ్చి, ఆ తర్వాత సహకార ఎన్నికలను కూడా రద్దు చేయడం వెనుక రైతుబంధు ఇవ్వాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని ఆరోపించారు. రైతుబంధును కేవలం ఎన్నికల ఎరగా వాడుతున్నారని రైతులు, తెలంగాణ ప్రజానీకం భావిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా రైతుభరోసా నిధులను వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షపాతి అని చెప్పుకునే ప్రభుత్వం రైతుల కోసం చేసిందేమీ లేదని వ్యాఖ్యానించారు. అలాగే 2 లక్షల రూపాయల రుణమాఫీని కూడా పూర్తిగా అమలు చేసిరైతులను ఆదుకోవాలని కోరారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని బక్క నర్సప్ప హెచ్చరించారు.

# పేదల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయం

**● మున్సిపల్ చైర్మన్ కొండ దమయంతి గోవర్ధన్‌రెడ్డి**



ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం చేసిన వారికి నూతన వస్త్రాలు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ కొండ దమయంతి గోవర్ధన్ రెడ్డి

**దేవరకద్ర, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** పేదలకు గృహ వసతి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని దేవరకద్ర మున్సిపల్ చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో కురువ గేరీలో లక్ష్మమ్మ నరసింహ, లాల్కోట శిరీష ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో కొండ దమయంతి గోవర్ధన్ రెడ్డి పాల్గొని, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ గృహ పథకం ద్వారా ఇల్లు లేని కుటుంబాలకు శాశ్వత నివాసాన్ని కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామాలు, పట్టణాల్లో, అర్హులైన జాబితాను పారదర్శకంగా సిద్ధం చేసి దశల వారీగా ఇండ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి సొంతింటి కల నెరవేర్చిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తద నంతరం దేవరకద్ర ఎమ్మెల్యే ఆదేశానుసారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తమ కుటుంబం తరఫున నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆది హనుమంత్ రెడ్డి, అంజన్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా మన్నన పొందినప్పుడే ఉద్యోగికి సంతృప్తి



పదవి విరమణ పొందిన సుధాకర్ రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**చిన్న చింతకుంట, ఫిబ్రవరి28 ప్రభాతవార్త:** మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా సుధాకర్ రెడ్డి శనివారం పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఫంక్షన్ హాల్‌లో మండల పరిషత్ ఉద్యోగులు ఎంపీడీవో గాపదవి విరమణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమంలో రాజకీయ నాయకులు, వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు, కుటుంబ సభ్యులు ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు. ఆయన తో పనిచేసిన సహ ఉద్యోగులు ఆయన పనితీరును గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులు, రాజకీయ నాయకులు ఆయాగ్రామాల సర్పంచులు వివిధ శాఖల అధికారులు ఎంపీడీవో గాపదవి విరమణ పొందిన సుధాకర్ రెడ్డి దంపతులను శాలువా పూలమాలలతో సన్మా నించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ చేసిన సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రజామన్నన పొందినప్పుడే ప్రభుత్వ ఉద్యోగికి సంతృప్తి చెందుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ తోటి ఉద్యోగులతో కలిసిమెలిసి పనిచేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. రెండు సంవత్సరాల పాటు మండలంలో ఆయా గ్రామాల ప్రజలకు సేవలు అందించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నా నన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనరసింహులు, దేవరకద్ర ఎంపీడీవో శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, కురుమూర్తి దేవస్థానం మాజీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, ఆయా శాఖల మండల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ పత్రికల జర్నలిస్టులు, కుటుంబ సభ్యులు, ఆత్మీయులు పాల్గొన్నారు.

## ఈగల నివారణకు చర్యలు తీసుకోవాలి

### నోటీసులు ఇచ్చిన సర్పంచ్‌లు



నోటీసులు ఇస్తున్న సర్పంచ్‌లు

**నవాబుపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** ఈగల నివారణకు చర్యలు తీసుకోవాలని, కొలపారల సిబ్బందికి మండల కేంద్రంలోని ఇప్పటూర్ చెన్నారెడ్డి పల్లె సమీపంలో వున్న కోళ్లఫామ్ వల్ల ఈగలు ఇళ్లలోకి వస్తున్నాయని ఇప్పటూర్, చెన్నారెడ్డి పల్లి సర్పంచ్‌లు రవికిరణ్, నవనీతలు గ్రామ కార్యదర్శుల తో కలిసి కోళ్ల ఫామ్ సిబ్బందికినోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాజమాన్యం సకాలంలో స్పందించి ఈగల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. కోళ్ల ఫామ్ సిబ్బంది కేశవులు మాట్లాడుతూ మూడు గ్రామాల్లో ఈగల నివారణకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం సర్పంచ్‌లు రవి కిరణ్, నవనీత, తోట రాములు, రైతులు మైబు, రవి పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగం సాధించిన మాసన్నోళ్ల లక్ష్మికి సన్మానం



బ్యాంకు ఉద్యోగం సాధించిన లక్ష్మిని సన్మానిస్తున్న దృశ్యం

**మక్తల్ టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** మక్తల్ మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మాసన్నోళ్ల రమేష్ కూతురు మాసన్నోళ్ల లక్ష్మీ ఇటీవల ప్రకటించిన స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియాలో జూనియర్ అకౌంటెంట్ ఉద్యోగానికి ఎంపిక కావడంతో ఆమెను గ్రామస్తులు, పాఠశాల బృందం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రవితేజ మాట్లాడుతూ గ్రామం నుండి మొదటిసారిగా బ్యాంకు ఉద్యోగం సంపాదించిన లక్ష్మిని యువకులు, విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని వివిధ రంగాల్లో ఉద్యోగాలు సాధించాలని పేర్కొన్నారు. పేద కుటుంబానికి చెందిన రమేష్ తన కూతురును ఉన్నత చదువులు చదివించి బ్యాంకు ఉద్యోగం సాధించుటలో చాలా కృషి ఉందని, ఈ విషయం గ్రామానికే గర్వకారణం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సురేష్, సెక్రటరీ సాయినాథ్, గ్రామ పెద్దలు దామోదర్‌రెడ్డి, సిద్ధు, కోళ్ల వెంకటప్ప, బురదాన్నోళ్ల బన్నప్ప, రాజు, వియేఓ విజయలక్ష్మి ,ఉపాధ్యాయురాలు పావని, అంగన్ వాడి టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి

**దామరగిద్ద, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల పరిధిలోని విఠలాపూర్ గ్రామానికి చెందిన మ్యాతరి నర్సప్ప (60) కరెంట్ షాక్‌తో మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం, ఫిబ్రవరి 27 తేదీ మధ్యాహ్నం సుమారు 1:30 గంటల సమయంలో నర్సప్ప తన పొలంలో ఉన్న బోర్ మోటార్ స్టార్టర్‌కు ఫ్యూజ్‌లు బిగిస్తుండగా, అనుకోకుండా వైర్లు అతని చేతికి తగలడంతో తీవ్రంగా కరెంట్ షాక్ కు గురయ్యాడు. దీంతో అక్కడికక్కడే ప్రాణాలువిడిచాడు. ఈ ఘటనపై మృతుడి భార్య మ్యాతరి సాయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు విచారణ అధికారి ఏఎస్ఐ బి. అరుణ్ తెలిపారు. సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్స్ అందజేత



విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్‌లు అందజేస్తున్న దృశ్యం

**నవాబుపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** మండల పరిధి లోని ఎన్మన్ గండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేజీబీవీ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థినులకు శనివారం గోనయో పౌండేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు నవాబుపేట ఎస్సై విక్రమ్, పౌండేషన్ స్థాపకులు సంతోష్ లు విద్యార్థులకు ప్యాడ్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఎస్ఎస్‌సి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ప్యాడ్లు అందజేస్తున్నట్లు తెలిపారు. నాయకులులక్ష్మి నారాయణ, గణేష్, వెంకటయ్యలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

**జడ్చర్ల ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు మండల విద్యాధికారిని మంజుల దేవి తెలిపారు. శనివారం జడ్చర్ల మండల పరిధిలోని గంగాపూర్ జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో దాదాపు 50 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఆరు నుంచి పదో తరగతి వరకు అన్ని పాఠ్యాంశాలను బోధించారు. కలెక్టర్ గా దిలీప్ కుమార్, డీఈవోగా గీతేశ్వర్, ఎంఈఓ గా అభిలాష్, ప్రధానోపాధ్యాయులుగా కావ్య, ఎస్ఎంసి చైర్మన్‌గా అభినాష్, వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**ఉప్పునుంతల, ఫిబ్రవరి28 ప్రభాతవార్త:** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పట్టణంలోని ఇచ్ దయాన్ హైస్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అలాగే ఆధునిక వ్యవసాయం– సైన్సు పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్లు కర్ణ స్వామి, విజయకుమార్, ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలి

■ దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, జిల్లా న్యాయవాదులు

**దేవరకద్ర, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తక్షణమే తీసుకురావాలని న్యాయవాదులు,దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో న్యాయవాదులపై పెరుగుతున్న దాడులు, వేధింపులను, అరికట్టేందుకు ప్రత్యేక న్యాయవాదులకు రక్షణ చట్టంను తక్షణమే తీసుకురావాలని కోరారు. న్యాయవాదులు న్యాయ వ్యవస్థకు కీలకభాగస్వాములను వారి భద్రతకోసం ప్రత్యేక చట్టం అవసరమని పేర్కొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి వచ్చే అసెంబ్లీ సమావేశాలలో బిల్లు పెడతామని హామీ ఇచ్చారు. తదనంతరం రేవంత్ రెడ్డికి తెలంగాణ వ్యాప్తంగా ఉన్న న్యాయవాదుల అందరి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## నిరుద్యోగ యువకులకు స్వయం ఉపాధిలో శిక్షణ



సర్టిఫికెట్లు తీసుకున్న విద్యార్థులతో కలెక్టర్, అధికారులు

**వనపర్తి, ఫిబ్రవరి28 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి దిశగా ముందడుగు వేసే అరుదైన అవకాశాన్ని గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్‌సెటి) కల్పిస్తోంది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ సంస్థలో పలు ఉచిత శిక్షణా కోర్సులు త్వరలో ప్రారంభం కానున్నట్లు సంస్థ డైరెక్టర్ అనిల్ కుమార్ తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత కలిగి వనపర్తి జిల్లా గ్రామీణ ప్రాంతానికి చెందిన అభ్యర్థులుఈ కోర్సులకు అర్హులని ఆయన పేర్కొన్నారు. శిక్షణ కాలంలో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం ఉచిత భోజనం కల్పిస్తామని, ఎటువంటి ఫీజులు వసూలు చేయబోమని స్పష్టం చేశారు. శిక్షణ పూర్తిచేసిన వారికి సర్టిఫికెట్అందజేస్తామని,ఆ సర్టిఫికెట్ ఆధారంగా బ్యాంకు రుణాలు పొందుతూ స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవచ్చని తెలిపారు.

**అందుబాటులోఉన్న కోర్సులు:** పుట్టగొడుగుల పెంపకం -10 రోజులుకొవ్వొత్తులు అగర్బత్తుల తయారీ -13 రోజులుసీసీ కెమెరా టెక్నీషియన్ - 13 రోజులుఇమీటేషన్ జ్యువెలరీ తయారీ - 13 రోజులుజ్యూట్ బ్యాగుల తయారీ -14 రోజులుతేనెటీగల పెంపకం - 20 రోజులుమగ్గం వర్క్ -30 రోజులు ఫోటోగ్రఫీ వీడియోగ్రఫీ -30 రోజులుఎయిర్ కండిషన్ (ఏసి) టెక్నీషియన్ - 30 రోజులు టైలరింగ్ శిక్షణ - 30 రోజులుఆసక్తి గల అభ్యర్థులు వనపర్తి జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల ఎదురుగా ఉన్న గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ( ఆర్ సెటి) కార్యాలయాన్ని సంప్రదించాలనిసూచించారు.మరిన్ని వివరాలకు 9885940945, 85220 88978 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. నిరుద్యోగ యువత ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధితో ఆర్థికంగా స్థిరపడాలని డైరెక్టర్ అనిల్ కుమార్ పిలుపునిచ్చారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**దామరగిద్ద, ఫిబ్రవరి28 ప్రభాతవార్త:** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని దామరగిద్ద మండల కేంద్రంలోని పిఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్లో సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే.సురేష్ , ఎంఈఓ శ్రీకృష్ణారెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఫిజికల్ సైన్స్, మ్యాథ్స్ ఎగ్జిబిషన్లను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. వివిధ ప్రయోగాత్మక అంశాలపై విద్యార్థులు ప్రదర్శనలు నిర్వహిస్తూ మానవ శరీర నిర్మాణం, విద్యుత్ వాహకం ద్వారా బల్బు వెలుగుట వంటి అంశాలను వివరించగా, అందరి మనసులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి,అమృత్ తిప్పన్న, హరి గోవింద్ సక్సేనా, బి. విజయలక్ష్మి, నిర్మల, మంజుల, అరుణ, శంభులింగం, బాలరాజు, కనకప్పలు తదితరులు పాల్గొన్నారు.

## వెల్టూరు హైస్కూల్లో జాతీయ విజ్ఞాన దినోత్సవం



వెల్టూర్ ఉన్నత పాఠశాలలో సైన్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**ఉప్పునుంతల, ఫిబ్రవరి28 ప్రభాతవార్త:** జాతీయ విజ్ఞాన దినోత్సవం పురస్కరించుకొని శనివారం మండలంలోని వెల్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే సైన్స్ ఎక్స్పరిమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా పాఠశాల ప్రతి విద్యార్థిని విద్యార్థులచే విజ్ఞాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం ఆంజనేయులు, సైన్స్ ఇంచార్జి జంగయ్య, సురేందర్, వెంకటయ్య, చంద్రశేఖర్, క్రాఫ్ట్ సైన్స్ టీచర్ జ్యోతి సివి రామన్ జీవితచరిత్ర గురించి విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు జీవితంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కంసన్‌పల్లి ప్రాథమిక పాఠశాలకు ప్రింటర్ బహుమతి



**ధన్వాడ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** ధన్వాడ మండలంలోని కంసాన్‌పల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గ్రామాభివృద్ధి దృక్పథంతో ప్రింటర్‌ను బహుమతిగా అందజేశారు. గ్రామానికి చెందిన దాత కుర్వగెర్ల నర్సింలు ఈ ప్రింటర్‌ను పాఠశాలకు అందించారు. విద్యార్థుల విద్యాభివృద్ధి మరియు పాఠశాల పరిపాలన సౌలభ్యం కోసం ఇది ఎంతో ఉపయోగకరంగా ఉండనుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. బాలరాజు మాట్లాడుతూ దాతల సేవాభావం అభినందనీయం. ఈ ప్రింటర్ ద్వారా విద్యార్థులకు అవసర మైన వర్క్‌షీట్లు, పరీక్షా పత్రాలు, ప్రాజెక్ట్ మెటీరియల్‌ను సులభంగా సిద్ధం చేయగలుగుతాం. ఇది పిల్లల విద్యాభివృద్ధికి దోహదం చేస్తుంది" అని తెలిపారు. ఉపాధ్యాయురాలు శ్వేత మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సమాజం నుంచి లభిస్తున్న సహకారం ఎంతో ప్రోత్సాహకరం. ఇలాంటి సహాయాలు విద్యార్థుల భవిష్యత్తుకు మేలు చేస్తాయి"అని చెప్పారు.ఈ కార్యక్రమంలో విద్యావాలంటీర్ కుమారి ఉమ ,యువత సభ్యులు రమేష్, హనుమంత్, వెంకటేష్, వెంకట్రాములు, గురురాజ్, నాగప్ప తదితరులు పాల్గొన్నారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు దాతకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**అడ్డాకుల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** పీఎం శ్రీ ఉన్నత పాఠశాల అడ్డాకుల మండల కేంద్రంలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ గా వి.పూజిత, డిప్యూటీ కలెక్టర్‌గా డి భాగ్యశ్రీ, ఆర్జేడిగా నీరజ, డిఈఓగా ఎస్ పల్లవి, డిప్యూటీ డీఈవోగా అమ్రిన్, ఎంఈ గాటీ నందిని, ప్రధానోపాధ్యాయురాలుగా రహేళ, ఆర్డీవోగా జయవంత్, తహసిల్దార్‌గా ఎన్ అర్చన, ఎంపీడీవో గా కె.నిఖిత, పీడిలుగా యశ్వంత్, గణేష్, హేమలత మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా నిర్వహణ బాధ్యతలు నిర్వహించారు. బోధన అంశంలో ప్రతిభా కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయ బృందం బహుమతులను అందజేశారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ డే సంబరాలు

◆ ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ మిడిదొడ్డి మాధవి ◆ సైన్స్ ఫెయిర్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం

**వనపర్తి, ఫిబ్రవరి28 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా పరిషత్ పాంశాల హరిజనవాడలో పాఠశాల స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించినట్లు ప్రధాన ఉపాధ్యాయులు చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ మిడిదొడ్డి మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధు గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులనుదేశించి చైర్పర్సన్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండే గొప్ప గొప్ప ఆలోచనలతో ముందుకు సాగాలని చదువుతోపాటు ఆటలు జనరల్ నాలెడ్జ్ సమాజం పట్ల అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. విద్యార్థులు సృజనాత్మకమైన ప్రయోగాలు చేసినప్పుడే దేశానికి గుర్తింపు వస్తుందని అప్పుడే తల్లిదండ్రులకు గురువులకు పేరు ప్రతిష్టలు వస్తాయని తెలిపారు. విద్యార్థులు చదువుతో కొత్త కొత్త ఆలోచనలతో ప్రపంచాన్ని జయించవచ్చు అని ప్రతి ఒక విద్యార్థిమహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం సైన్స్ ఫెయిర్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.అంతకుముందు ముఖ్య అతిథులుగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్ లకు పాంశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా



చైర్పర్సన్ వైస్ చైర్మన్‌లను శాలువాతో సన్మానిస్తున్న పాఠశాల సిబ్బంది

సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్ల పట్ల, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ సైన్స్ ఫెయిర్ లో పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 18 వ వార్డు కౌన్సిలర్ గంధం మదన్,ఎస్టియు టిఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీ హరిప్రసాద్, శ్రీనివాస్‌గౌడ్ రిటైర్డ్ ఎంఈఓ,గోపాల్‌పేట శంకరయ్య రిటైర్డ్ జిహెచ్ఎం,ప్రతాపరెడ్డి రిటైర్డ్ పిఎస్ హెచ్ఎం,పాఠశాల శ్రేయభిలాషులు గంధం నాగరాజు,పుట్ట ఆంజనేయులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాఠశాల కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో శాస్త్రీయ సృజనాత్మకత పెంపొందించాలి

- రెయిన్‌బో స్టార్ ప్లే పాఠశాలలోఆకట్టుకున్న సైన్స్‌ఫెయిర్



సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

**కల్వకుర్తి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** విద్యార్థులలో దాగి ఉన్న శాస్త్రీయ సృజనాత్మకత పెంపొందించడానికి ప్రయోగాలు, శాస్త్రవేత్తల పరిశోధనలు మేలుకొలుపు అని పాఠశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.శనివారం పట్టణంలోని రెయిన్ బో స్టార్ ప్లే పాఠశాలలో జాతీయ సైన్స్‌దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ చిట్టి చేతులతో రకరకాల ప్రయోగాలుఅద్భుతంగా ప్రదర్శించారు. శాస్త్రీయ దృక్పథం పెంపొందించి భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే విధంగా ఉండాలని సూచించారు.విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం వైపుదృష్టిని సారించాలని సూచించారు. సమాజంలో వస్తున్న ఆధునిక, సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఎప్పటికప్పుడూ విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని, మూఢ నమ్మకాల కు విద్యార్థులు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.సైన్స్ ఫెయిర్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

## డిజిటల్ సదుపాయాల విస్తరణకు ప్రణాళికలు

◆ కళాశాల ప్రిన్సిపల్ డా. పి రాములు

**బిజినేపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** వచ్చే విద్యా సంవత్సరం డిజిటల్ సదుపాయాల విస్తరణకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం అని పాలెంలోని శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. పి.రాములు అన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన 2వ అకాడమిక్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. విద్యా సంవత్సరానికి సంబంధించిన అకాడమిక్ క్యాలెండర్ రూపకల్పన, సిలబస్ అభివృద్ధి, ప్రశ్న పత్రాల రూపకల్పన విధానం, పరీక్షల నిర్వహణ, మూల్యాంకన విధానం, మాడరేషన్, డిటెండ్ నిబంధనలు తదితర అంశాలపై విస్తృత చర్చ జరిగింది. ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన ప్రొ॥ చెన్నప్ప ప్రొ॥ గోనానాయక్ విద్యా ప్రమాణాల పెంపు, పరిశోధనాభివృద్ధి, నూతన కోర్సుల ప్రవేశపెట్టడం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై విలువైన సూచనలు చేశారు. స్వయం ప్రతిపత్తి సంస్థగా కళాశాల మరింత అకాడమిక్ ప్రాముఖ్యత సాధించాలంటే నాణ్యమైన బోధన, పారదర్శక మూల్యాంకన విధానం కీలకమని సూచించారు. ప్రిన్సిపల్ డా. పి.రాములు మాట్లాడుతూ, రాబోయే విద్యా సంవత్సరంలో కొత్త కోర్సులను ప్రవేశపెట్టేందుకు కమిషనరేట్‌కు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అల్యూమినీ అసోసియేషన్ సహకారంతో మౌలిక సదుపాయాల అభివృద్ధి,డిజిటల్ సదుపాయాల విస్తరణకు ప్రణాళికలు రూపొం



పాలెం డిగ్రీ కళాశాల అకాడమిక్ కౌన్సిల్ సమావేశం

దిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశం ద్వారా కళాశాల విద్యా పరిపాలనలో సమగ్ర మార్పులకు శ్రీకారం చుట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సమావేశానికి పాలమూరు యూనివర్సిటీ నామినీగా భౌతిక శాస్త్ర విభాగం డీన్ ప్రొఫెసర్ ఎం. జైపాల్ రెడ్డి హాజరయ్యారు. అదేవిధంగా, ప్రొఫెసర్ చెన్నప్ప కామర్స్ డీన్ ఉస్మానియా యూనివర్సిటీ, ప్రొ॥ గోననాయక్ ఆర్ట్స్ డీన్ ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ వారు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. ఇతర అతిథులుగా ఎంవిఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. కె. పద్మావతి, పెబ్బేరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎ.వెంకట ప్రసాద్, అల్యూమినీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోహన్ బాబు, యూనివర్సిటీ అకాడమిక్ డీన్లు, సబ్జెక్టు నిపుణులు, వివిధ ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అల్యూమినీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు ఘనంగా సన్మానం

హాజరైన ఆర్టీసీ రీజనల్ డిప్యూటీ ఆర్ఎం కవిత

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** ఆర్టీసీ సంస్థ అభివృద్ధి కోసం పాటుపడి పదవి విరమణ పొందుతున్న ఉద్యోగుల సేవలు ప్రశంసనీయమని టీజీఎస్‌ఆర్‌టిసి రీజినల్ డిప్యూటీ ఆర్ఎం కవిత అన్నారు. వనపర్తి ఆర్టీసీ డిపోలో మెకానికల్, కండక్టర్, డ్రైవర్ విభాగాలలో నలుగురు ఉద్యోగులు రహీమ్, వివి మూర్తి, నీలయ్య,రాములు పదవీ విరమణ పొందిన సందర్భంగా శనివారం డిపో ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిప్యూటీ ఆర్ఎం మాట్లాడుతూ దాదాపు మూడున్నర దశాబ్దాల పాటు ఆర్టీసీ సంస్థలో వివిధహోదాలలో పనిచేసి సంస్థ అభివృద్ధికి, ప్రయాణికులకు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. ఆర్టీసీని కన్నతల్లిలా భావించి తాము బతుకుతూ సంస్థను బతికిస్తూ నీతి నిజాయితీతో వృత్తి ధర్మాన్ని పాటించి కుటుంబాల అభివృద్ధి కోసం పాటుపడడం గర్వించదగ్గ విషయం అన్నారు. అనుభవజ్ఞులైన ఉద్యోగులు పదవి విరమణ పొందుతుండడం కొంత బాధాకరమని అన్నారు. కొత్త జనరేషన్ కు స్ఫూర్తినిచ్చేలా మరి కొంత కాలం చిత్తశుద్ధితో పనిచేసే ఇలాంటి ఉద్యోగులు ఉంటే బాగుండేదని అభిప్రాయపడుతూ ఏ ఉద్యోగికైనా రిటైర్మెంట్ తప్పనిసరి అయినందున పదవి విరమణ తీసుకోక తప్పదు అన్నారు. వృత్తి ధర్మాన్ని సక్రమంగా నిర్వర్తించి నందు వల్లే ఎంతో మంది తోటి సహచరులు,మిత్రులు,బంధువుల ఆదరాభిమానాలు చూరగొన్నా



మాట్లాడుతున్న టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి జి.మధుగౌడ్



పదవి విరమణ పొందిన వారిని సన్మానిస్తున్న దృశ్యం

రని తెలిపారు. సమావేశానికి అధ్యక్షత వహించిన డిపో మేనేజర్ దేవేందర్‌గౌడ్ మాట్లాడుతూ వనపర్తి డిపోలో పనిచేసిన ఉద్యోగులు సంస్థ కోసం అహర్నిశలు శ్రమించి మంచి పేరు తెచ్చి పెట్టారని ప్రశంసించారు. పదవి విరమణ పొందుతున్న ఉద్యోగుల సేవలను ఆయన కొనియాడారు.నిజాయితీకి మారుపేరుగా నిలిచిన ఆర్టీసీ ఉద్యోగులుటీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి జి.మధుగౌడ్ వనపర్తి ఆర్టీసీ డిపోలో నలుగురు ఆర్టీసీ ఉద్యోగుల పదవీ విరమణ పొందిన సందర్భంగా జరిగిన సన్మాన సభకు హాజరైన టియుడబ్ల్యూజె ఐజేయు రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ మాట్లాడుతూ ఆర్టీసీ లో పనిచేసే ఉద్యోగులు సిబ్బంది నీతి నిజాయితీకి మారుపేరనిఅన్నారు.క్రమశిక్షణ కలిగిన జీవితాన్ని కొనసాగించడంతో పాటు వారి కుటుంబాలు భావి తరాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని కొనియాడారు. ఫలితంగానే ఆర్టీసీలో పనిచేసే ఉద్యోగుల పిల్లలు ఉన్నత చదువులలో రాణిస్తున్నారంటే ఆర్టీసీలో అలవర్చుకున్న క్రమశిక్షణేనని తెలిపారు. జర్నలిస్టులకు ఆర్టీసీకి మధ్య అవినాభావ సంబంధం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ డిపో మేనేజర్ ఉమా శంకర్, వనపర్తి డిపోకు చెందిన పలువురు యూనియన్ నాయకులు, పదవి విరమణపొందిన ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆర్టీసీకి కంకణ భక్తులై క్రమశిక్షణతో పనిచేసి కుటుంబాల అభ్యున్నతికి తోడ్పాటు అందించారని అన్నారు. తక్కువ పాటి జీతమైనా ఉన్నదాంట్లోనే సంతృప్తి పడుతూ కుటుంబాలను పోషించుకున్నారని తెలిపారు. పదవి రమణ అంతరం భావి జీవితం ఆనందమయంగా గడపాలని వారు ఆకాంక్షిస్తూ పూల మాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## నేటి నుంచి నారదగిరి లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఉత్సవాలు

● 2న కళ్యాణోత్సవం, 3న రథోత్సవం

● ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు

**బిజినపల్లి, ఫిబ్రవరి28 ప్రభాతవార్త:** పది రోజులపాటు జరగనున్న జాతర మహోత్సవ వేడుకలకు వట్టెం ముస్తాబు అవుతున్నది. మండలంలోని వట్టెం గ్రామం లోని శ్రీ నారద గిరి లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఉత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. పది రోజులపాటు జరగనున్న ఉత్సవాలకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు, వంశపారంపర్య ధర్మకర్తలు తిరునగరి రత్నయ్య, తిరునగరి సీతారామయ్య ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల కార్యక్రమాలు ఈనెల 1న 1న "ఎదురుకోళ్ళు" స్వామి వారి "గరుడ సేవ", "అమ్మవారి పల్లకి సేవ" యుక్తంగా నారదాచలంపై నున్న దేవతా మందిరం ప్రవేశించు 2న "శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవము",శేషవాహన సే 3న రాత్రి 11.00గం.లకు"రథోత్సవము" (తేరు)4న సాయంత్రం 4.00 గం.లకు "శకటోత్సవము (బండ్లు) ఉద్దాలు 5న ఉదయం 11.00 గం.లకు"చక్రతీర్థం"రంగులు చల్లుకునుట 6న శుక్రవారం



ఉత్సవాలకు ముస్తాబైన వట్టెం ఆలయం

నుండి 13వరకు నిత్యపూజలు జాతర కార్యక్రమములు జరుగును. 9న "స్వామి వారి ప్రణయ కలహోత్సవం"కావున భక్తులందరూ స్వామి వారి సేవలో పాల్గొని యథోచిత సహాయ సహకారాలు అందజేసి, భగవత్ కృపకు పాత్రులు కాగలరని గ్రామ సర్పంచ్, వట్టెం గ్రామ ప్రజలు అభ్యుదయ హిందూ సేవా సమితి, గ్రామస్తులు కోరుతున్నారు.



## తుది దశకు ఆసుపత్రి నిర్మాణ పనులు

పనులను పరిశీలించిన మంత్రి వాకిటి శ్రీహరి

**మక్తల్ టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న 150 పడకల ఆసుపత్రిని రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆసుపత్రి నిర్మాణంపనులు శనివారం సందర్శించి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి నిర్మాణ పనులు తుదిదశకు చేరుకున్నాయని తెలిపారు. నిర్మాణంలో నాణ్యతను మంత్రి తానే స్వయంగా పరిశీలించారు. మిగిలిన పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలుతీసుకోవాలని ఆదేశించారు.అతిత్వరలో ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి వస్తుందని మంత్రి తెలిపారు.



ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి

## పేకాట రాయుళ్లపై కేసు నమోదు

**మాగనూర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్న వ్యక్తులపై మాగనూర్ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. ఎస్సై అశోక్‌బాబు వివరాల ప్రకారం కొత్తపల్లి గ్రామ శివారులోని వ్యవసాయ పొలంలో పేకట ఆడుతున్నట్లు విశ్వసనీయసమాచారం రావడంతోసిబ్బందితో కలిసి దాడి చేసినలుగురు వ్యక్తులను పట్టుకున్నట్లు తెలిపారు.మరో ముగ్గురు తప్పించుకున్నట్లు తెలిపారు.పట్టుకున్న వ్యక్తుల నుండి రూ.4950 లు స్వాధీనం చేసుకొని,నలుగురు వ్యక్తులను స్టేషన్‌కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## అప్పంపల్లి సర్పంచ్ భర్త అరెస్టు.. రిమాండ్‌కు తరలింపు

**చిన్న చింతకుంట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండలం అప్పంపల్లి గ్రామ సర్పంచ్ భర్త నెల్లి మనోహర్ రెడ్డిని శనివారం పోలీసులు అరెస్టు చేశారు. పూర్తి వివరాలు 2025 డిసెంబర్ 15న మండలంలోని పెద్ద వడ్డేమాను గ్రామ శివారులో బొలేరో, ద్విచక్ర వాహనం ఢీ కొట్టుకున్న రోడ్డు ప్రమాదంలో బైక్ నడుపుతున్న అప్పంపల్లి గ్రామ నివాసి తెలుగు మధుకుమార్ అక్కడికక్కడే మరణించారు. జడ్చర్లకు చెందిన బొలెరో వాహన డ్రైవర్ గోపాల్‌నాయక్‌ను నెల్లి మనోహర్‌రెడ్డి మరి కొంతమంది అప్పంపల్లి గ్రామస్తులు దాడి చేసి చంపబోతుండగా ఏఎస్ఐ వెంకటస్వామి, కానిస్టేబుల్ నిరంజన్‌రెడ్డిలు అడ్డుకోగా పోలీసులపై కూడా మనోహర్‌రెడ్డి తోపాటు అనుచరులుదాడి చేశారు. ఏఎస్ఐ, కానిస్టేబుల్, డ్రైవర్ గోపాల్ నాయక్ లకు గాయాలైన ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం.210/2025 యు/ఎస్ 89(2),(210)115(2),189(2),121(1),115(2), 126(2), 109ఆర్/డబ్ల్యూ 190 బిఎన్ఎస్ కింద కేసునమోదు చేసినట్లు ఎస్సై కృష్ణఓబుల్‌రెడ్డి శనివారం తెలిపారు.ఈ కేసులో ఏవన్ ముద్దాయిగా ఉన్న నెల్లి మనోహర్‌రెడ్డిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## పదవీ విరమణ చేసిన తహసీల్దార్‌కు సన్మానం

**నవాబ్‌పేట,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటూ అంకిత భావంతో మండల ప్రజలకు సేవ చేసిన వారిని ఎన్నటికీ మరచిపోరని జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. జిల్లా కలెక్టరేట్లో నవాబుపేట మండల తహసిల్దారుగా పదవి విరమణ చేసిన తహసిల్దార్ శ్రీనివాసును జిల్లా అధికారులు ఘనంగా సన్మానం చేశారు. శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన పదవి విరమణ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తన పదవి కాలంలో నిర్వహించిన విధులు ప్రజలకు సేవ చేసే మంచి ఉద్యోగులను ప్రజలుఎప్పుడు గుర్తించుకుంటారని అధికారులు ప్రశంసలతో ముంచెత్తారు. కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు నవాబుపేట మండల కార్యాలయ సిబ్బంది మండల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్‌సీపీఎస్‌ఈయూ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**కల్వకుర్తి, ఫిబ్రవరి28 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం తహసీల్దార్ కార్యాలయంలో శనివారం తహసీల్దార్ ఇబ్రహీం చేతుల మీదుగా టీఎస్‌సీపీఎస్‌ఈయూ నూతన సంవత్సర గోడ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మినర్సింహారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా నూతన పెన్షన్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నిఅమలు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా రిటైర్డు అయినటువంటి సిపిఎస్ ఉద్యోగులకు ప్రభుత్వం ప్రవేశపెట్టే అటువంటి వైద్య సహాయాన్ని అందించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించే డిఏను విడతల వారిగా కాకుండా ఒకేసారి చెల్లించాలని కోరారు. రానున్న రెండు సంవత్సరాలలో సమస్యలను పరిష్కారం చేయకపోతే దశలవారి కార్యక్రమాలు చేపడతామని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌ఈయూ సభ్యత్వ నమోదు కార్యక్రమంను ప్రారంభించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజేందర్, ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రాఘవేందర్, డీటీ అనిత, శంకర్,మహేష్,విజయ్, సందీప్, శ్రీను పాల్గొన్నారు.

## ఎల్‌ఎల్‌ఎం పరీక్షలు ప్రారంభం

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి28 ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయం ఆకాడమిక్ భావనంలో పాలమూరు విశ్వవిద్యాలయం ఎల్ఎల్ఎం మొదటిసెమిస్టర్ ఎగ్జామ్స్ నిర్వహించారు. ఈ మేరకు పరీక్షలను పాలమూరు విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డా. కె.ప్రవీణ ఆకస్మికంగా తనిఖీ చేసారు. కార్యక్రమంలో న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ డా. జె.మాళవి,న్యాయ కళాశాల హెచ్ఓడి డా.వి. రాధాకృష్ణ, జి.రవి కంప్యూటర్ ఆపరేటర్ జగదీష్ కుమార్ పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**శ్రీరంగాపూర్, ఫిబ్రవరి28 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా క్విజ్, ఉపన్యాస పోటీలను నిర్వహించి పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులు సైన్స్ దినోత్సవం సందర్భంగా ప్రయోగాలను స్వయంగా తయారు చేసి ప్రదర్శించి వివరించడం జరిగింది. ప్రయోగాలను ప్రదర్శింపజేసిన విద్యార్థిని విద్యార్థులకు తగిన ప్రోత్సాహక బహుమతులను ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో బహుమతులను అందించడం జరిగింది. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఉపాధ్యాయులు మాట్లాడుతూ సైన్స్ అనేది ప్రపంచాన్ని శాసిస్తున్నదని దైనందిన జీవితాల్లో సైన్సు కీలకపాత్ర పోషిస్తున్నదని, విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందు పాఠశా ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులువిద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌లో పాల్గొన్న డాక్టర్ కోళ్ల నర్సింలు

**కోయిలకొండ ఫిబ్రవరి28, ప్రభాతవార్త:** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా కోయిలకొండ మండలం ఇబ్రహీం నగర్ యుపిఎస్ హెచ్‌ఎం డాక్టర్ కోళ్ల నర్సింలు రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్ లో శనివారం పాల్గొన్నారు. ఎస్సీ ఈ ఆర్ టి హైదరాబాదులో శాస్త్రీయ ఆచరణలో నైతిక విలువలు అనే అంశాలపై పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలు అంశాలపై డాక్టర్ కోళ్ల నరసింహులు క్లుప్తంగా వివరించారు. నేషనల్ సైన్స్ డే కు రాష్ట్ర మొత్తం మీద 32 మందిఎంపిక కాగా మనజిల్లా నుంచి ముగ్గురం పాల్గొనడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి అవకాశం కల్పించిన ఎస్ సి ఈ ఆర్ టి డైరెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికారులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కలెక్టర్‌ను సన్మానించిన హాస్టల్ వెల్ఫేర్ అధికారులు



కలెక్టర్‌కు మొక్కను అందజేస్తున్న హాస్టల్ వెల్ఫేర్ అధికారులు

**గద్వాల ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా కు కొత్తగా వచ్చిన కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్‌ను జిల్లా హాస్టల్ వెల్ఫేర్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి సన్మానించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసిన వారిలో టీఎన్జీవో సంఘం సభ్యులు, వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం అధికారులు జిల్లా కలెక్టర్ ను కలిశారు. టీఎన్జీవో ప్రెసిడెంట్ నాగార్జున గౌడ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నుషిత, వసతి గృహ సంక్షేమ అధికారుల ప్రెసిడెంట్ సుజాత, ప్రమీల, రంజిత, నరసింహులు, పవన్ కుమార్, రామకృష్ణ, కృష్ణ, శ్రీనివాసులు తదితరులు వున్నారు.

## విద్యార్థుల ప్రతిభను ప్రశంసించిన సర్పంచ్

**ఎర్రవల్లి ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** ఎర్రవల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శనకు ముఖ్యఅతిథిగా ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ అనిత కృష్ణ సాగర్ ను ప్రధానఉపాధ్యాయులు ఆహ్వానించడం జరిగింది. వారి ఆహ్వానం మేరకు శనివారం ఎర్రవల్లి మండల కేంద్రం బెటాలియన్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజ్ఞాన శాస్త్రం ప్రదర్శననువీక్షించివిద్యార్థులు ప్రతిపాదన ప్రశంసించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలకు హాజరైన కౌన్సిలర్ పులిపాటి



**గద్వాల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** నల్లకుంట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి 21 వార్డు కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో విద్యార్థులు సైన్స్ ఫెయిర్ ఇట్ ఇస్ సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. సైన్స్ ఫెయిర్ ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులప్రతిభ, నైపుణ్యాలనుమెచ్చుకుని వాళ్లకు ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయుల గురించి కొనియాడారు. పాఠశాలలో నీటి సమస్య ఉన్నదని కౌన్సిలర్ దృష్టికి ఉపాధ్యాయులు తీసుకురావడం జరిగినది. ఇట్టి సమస్యను త్వరలో పరిష్కరిస్తానని ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ చెప్పడం జరిగినదనీ ఉపాధ్యాయులు తెలిపారు. అదేవిధంగా పాఠశాలకు సంబంధించిన తమ పరిధిలో వున్న సమస్యలను, మున్సిపాలిటీ లో ఎలాంటి విషయాలైనా కూడా పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్ హామీ ఇచ్చారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**రాజాపూర్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** తోటి విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి చక్కటి విద్యాబోధన చేసి పలువురి ఉపాధ్యాయులు ప్రశంసలు అందుకున్నారు రాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు. శనివారం పాఠశాలలో నిర్వహించిన స్వయంపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. ఇందులో చక్కటి ప్రతిభను కనబర్చిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందించి విద్యార్థులకు పలు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు.



ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

# సంఘం శాఖ ద్వార వ్యక్తి నిర్మాణం

◆ హిందువులు సంఘటితం కావాలి ◆ ఆర్ఎస్ఎస్ దక్షిణ మధ్య క్షేత్ర ప్రచారకులు శ్రీరామ్ భరత్ కుమార్




మాట్లాడుతున్న శ్రీరామ్ భరత్ కుమార్, హాజరైన ఆర్ఎస్ఎస్ వాదులు

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం శాఖద్వర వ్యక్తి నిర్మాణం జరుగుతుంది ఆర్ఎస్ఎస్ దక్షిణ మధ్య క్షేత్ర ప్రచారకులు శ్రీరామ్ భరత్ కుమార్ అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం పాలమూరు జిల్లా ప్రతిష్టిత వ్యక్తుల సమావేశము శనివారం జిల్లా కేంద్రంలోని ఓ కళ్యాణమండపంలో నిర్వహించారు. ఈ సమావేశం లో ముఖ్య అతిథిగా శ్రీరామ్ భరత్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. హిందు దేశంలో హిందువుల హితం కోరుకుంటూ హిందు సంఘటితం కోసం పని చేస్తుందని, హిందువును అనే వాతావరణం వస్తే సరిపోదని, హిందువులు సంఘటితం కావాలన్నారు. మనలో ఉన్నా అనైక్యత వల్ల విదేశీయులు వందల ఏళ్ల దేశాన్ని పాలించారని గుర్తు చేశారు. మన మతాన్ని గౌరవిస్తూ, ఇతర మతాలను గౌరవిస్తూ వస్తున్నది హిందూ సమాజం అని చెప్పారు. మన సంస్కృతి సాంప్రదాయలను కాపాడుకుంటూ ప్రపంచ దేశాలలో మనయొక్క గొప్పతనాన్ని చాటాలన్నారు. హిందువు అనే పదం ముందు ఆస్తి, అంతస్తు, కులం అనేది చిన్నదవుతుందన్నారు. సంఘాన్ని మీరంతా అర్థం చేసుకొని నడుచుకుంటేనే సంఘం యొక్క లక్ష్యం నెరవేరుతుందని సూచించారు. ఈ సమావేశంలో విభాగ్‌సంఘచాలక్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సంఘచాలక్ వసంతపు వెంకటేశ్వర్లు, బిజెపి మహిళామోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ వెంకయ్య ఆదర్శప్రాయుడు

● ఉద్యోగకి పదవీ విరమణ సహజమే ● వెంకయ్యను సన్మానించిన జిల్లా ఎస్పీ డి.జానకి



పదవి విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ వెంకయ్యను సన్మానిస్తున్న దృశ్యం

**మహబూబ్‌నగర్ క్రైమ్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ శనివారం పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ 1751 వెంకయ్య కి జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ డి. జానకి పదవీ విరమణ పొందుతున్న వెంకయ్య ను సత్కరించి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ అనేది సహజమైన ప్రక్రియ అని, అయితే విధి నిర్వహణలో చూపిన క్రమశిక్షణ, నిజాయితీ, ప్రజాసేవ భావన మాత్రమే ఉద్యోగిని ప్రత్యేకంగా నిలబెడతాయని తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ వెంకయ్య తమ 34 సంవత్సరాల సర్వీస్ కాలమంతా బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి శాఖకు మంచి పేరు తెచ్చారనికొనియాడారు. సహచరులతో సత్సంబంధాలు కలిగి, అప్పగించిన ప్రతి పనిని సమర్థవంతంగా పూర్తి చేసిన విధానం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. పోలీసు శాఖకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని, రిటైర్మెంట్ అనంతరం కూడా ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. పోలీసుశాఖ తరపున వారికి అందవలసిన అన్ని రకాల రిటైర్మెంట్ ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అవసరమైన సందర్భాల్లో శాఖ సహకారంఎల్లప్పుడూఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో రుక్మిణి భాయ్, సీసీ రామ్ రెడ్డి, ఆర్ఐ కృష్ణయ్య. ఇతర పోలీసు సిబ్బంది పాల్గొని వెంకయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పదవి విరమణ పొందిన రాజగిరి వీర బ్రహ్మంకు ఘన సన్మానం



రాజగిరి వీర బ్రహ్మంను సన్మానిస్తున్న నాయకులు,అధికారులు

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** ఉపాధ్యాయ వృత్తి తో పాటు సామాజిక అభివృద్ధికి తోడ్పాటు అందించి అందరి ఆదరాభిమానాలు పొందిన మహానుభావుని సేవలు మరువలేమని పలువురు వక్తలు ప్రసంగించారు. అచ్చంపేట నియోజకవర్గంలోని కొండనాగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న రాజగిరి వీరబ్రహ్మం పదవి విరమణ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. పాఠశాల ఆవరణలో ఇంచార్జి హెచ్‌ఎం బంధం పరమేశ్వర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన పదవి విరమణ కార్యక్రమానికి పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి తో పాటు సీనియర్ జర్నలిస్టుగా పనిచేస్తూ సామాజిక అభివృద్ధికి పాటుపడిన మహానుభావుడని ఆయన సేవలు ఎల్లప్పుడూ కొనసాగాలని వారు ఆశించారు. ఉపాధ్యాయ వృత్తి ధర్మానికి 100శాతం న్యాయం చేసిన ఉపాధ్యాయుడు వీర బ్రహ్మం పలువురు అన్నారు. ఈ కార్యక్రమానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు చారగొండ వెంకటేష్ ,మాజీ మంత్రి పోతుగంటి రాములు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్, స్థానిక సర్పంచ్ పద్మమ్మ, ఆ పాఠశాల ఇంఛార్జి హెచ్‌ఎం బంధం పరమేశ్వర ప్రసాద్, ఆర్టీసీ జోనల్ మాజీ చైర్మన్ పోకల మనోహర్, అచ్చంపేట మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు గార్లపాటి సుదర్శన్, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, ఎస్టియు ఉమ్మడి జిల్లా మాజీఅధ్యక్షులు మామిళ్ళసుదర్శన్, బీసీ జేఏసీ చైర్మన్ కాశన్న యాదవ్, విశ్రాంత హెచ్‌ఎం విష్ణుమూర్తి, పోల సత్య నారాయణ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు కృష్ణ, బల్మూర్ హైస్కూల్ హెచ్‌ఎం నరేందర్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి నారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతల్లిదండ్రులు, అని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీలు తొలగించాలి

● బట్టీల వద్ద గ్రామస్తుల నిరసన



నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

**అయిజ ఫిబ్రవరి28, ప్రభాతవార్త:** మండలంలోని ఉత్తనూర్ సమీపంలో ఉన్న ఇటుక బట్టీలు తొలగించాలని గ్రామస్తులు, ఉప సర్పంచ్ రామ చంద్రారెడ్డి శనివారం ఇటుక బట్టీల వద్ద నిరసన చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ అనుమతి లేకుండా ఇటుక బట్టీలు నిర్వహిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారని తెలిపారు. ఇటుక బట్టీల వల్ల పొల్యూషన్ ఏర్పడుతుందని తద్వారా ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదంఉందన్నారు. ఈ విషయమై పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. ఇలాగైతే ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. వెంటనే బట్టీలు తొలగించాలని పట్టుపట్టారు. అదే గ్రామానికి చెందిన ఇటుక బట్టీల నిర్వాహకులు రాజు, భాస్కర్ కుటుంబ సభ్యులుఅక్కడికి చేరుకుని ఏడేళ్లుగా ఇటుక బట్టీల ఆధారంగా జీవిస్తున్నామని అర్ధాంతరంగా బట్టీలు ఆపివేయాలంటే తమ పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. చాలాకాలంగా ఇటుక బట్టీల ద్వారా జీవనోపాధి పొందుతున్న తమను గ్రామస్తులు ఇబ్బందికి గురి చేయడం సరైనది కాదన్నారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ శ్రీనివాసరావు, ఎంపీడీవో భాస్కర్ అక్కడికి చేరుకున్నారు. అయితే ఇటుక బట్టీలకు ఎలాంటి అనుమతులు లేవని, వారికి నోటీసులు పంపి, తదుపరి చర్యలు చేపడతామన్నారు

# చిట్టి మెదళ్లు.. పెద్ద ప్రయోగాలు

మహతి పాఠశాలలో ఆకట్టుకున్న సైన్స్ ఫేయిర్



**మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని అప్పన్నపల్లి శివారులో తిరుమల హిల్స్ లోని మహతి పాఠశాలలో సైన్స్ ఫెయిర్ అందరినీ ఆకట్టుకున్నది. పాఠశాల విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను సందర్శకులకు వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున తరలి రావడంతో పాఠశాల అంతా సందడి వాతావరణం ఎలా ఉన్నది. ఉత్తమ ప్రాజెక్టులు తయారుచేసిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు.





విద్యార్థులు ప్రదర్శిస్తున్న ప్రాజెక్టులు

## విద్యార్థులు భవిష్యత్తులో శాస్త్రవేత్తలు ఎదగాలి

**ఎర్రవల్లి ఫిబ్రవరి28 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల్ జిల్లా ఎర్రవల్లి మండలంలోని వీరాపురం గ్రామంలో శనివారము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు వివిధ రకాల ప్రయోగాల ప్రదర్శనలు ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రదర్శనలో ప్రతిభా కనబరిచిన విద్యార్థులకు ప్రధాన ఉపాధ్యాయులు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రవేత్తలను ప్రేరణగా తీసుకొని భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, పుల్లయ్య, శేఖర్, శ్రీమతి అలివేలు, రాజేంద్ర చారి, ముజీబుర్ రహమాన్, శ్రీమతి వసంత పాల్గొనడం జరిగింది.

## మెగా జాబ్ మేళా

**నారాయణ పేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** నారాయణ పేట జిల్లా కేంద్రంలోని మార్చి 2న శ్రీ చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించబడుతోంది. ఈ జాబ్ మేళాలో ప్రముఖ సంస్థలు పాల్గొంటున్నాయి. వాటిలో మెడ్‌ప్లస్ హెటెరో హ్యూమన్ ఫస్ట్ ఏజే సొల్యూషన్స్ క్వాంటమ్ ఎల్ఎంఎస్ ల్యాబ్స్ ఇంపల్స్ తదితర 7కు పైగా ప్రముఖ కంపెనీలు ఉన్నాయి. ఈ జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డా.మెర్సీ వసంత మేడమ్ విడుదల చేశారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ జాబ్ మేళాకు అర్హులు అర్హులైన యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ కోరారు.

## డిఫెన్సివ్ డ్రైవింగ్‌తో సురక్షిత ప్రయాణం

(మొదటి పేజీ తరువాయి)

చేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. కార్యక్రమ ప్రారంభంలో కళాబృందం సభ్యులురోడ్డు ప్రమాదాల తీవ్రతను వివరించగా, అనంతరం ఎస్పీ పిపిటి ప్రజెంటేషన్ ద్వారా ఇటీవల జరిగిన ప్రమాదాలు, వాటి కారణాలు, డ్రైవింగ్ సమయంలో చేసిన తప్పిదాలను విద్యార్థులకు వివరించారు. ఇకముందు ఓవర్ స్పీడ్, ట్రిపుల్ రైడింగ్, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలు చేయకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, డిఫెన్సివ్ డ్రైవింగ్ అలవాటు చేసుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. యువత రోడ్డు భద్రత నియమాలను పాటిస్తే ఒక తరం మొత్తం సురక్షిత జీవన విధానాన్ని అలవరచుకుంటుందని, మీ జాగ్రత్తే మీ కుటుంబా నికి రక్షణ అని ఎస్పీసందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, టూ టౌన్‌ఇన్స్పెక్టర్ అజాజుద్దీన్, ఉమెన్ పీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కళాశాలప్రిన్సిపాల్ కొండాస్వామి, అకాడమిక్ డైరెక్టర్‌రజినీకాంత్, కరస్పాండెంట్ శ్రీనివాసయ్య, షీటీం సభ్యులు, కళాబృందం సభ్యులు, ఐటీ కోర్ టీం, ఎస్ఐ రవి సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్వార్ గ్రామస్తుల ఐక్యత ఇతర గ్రామాలకు స్ఫూర్తిదాయకం

(మొదటి పేజీ తరువాయి)

ఆ రోడ్డుపైనే నేను వస్తానని హామీఇచ్చారు. ఇతర దేవాలయ అభి వృద్ధి కొరకు తనవంతు సహకారాన్ని అందిస్తానని మంత్రివాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు. శ్రీ గట్టు తిమ్మప్పస్వామి దేవాలయాన్ని దేవాదాశాఖ ఆధీనంలోకి తీసుకురావాల్సినఅవసరం ఉందనిమంత్రి గుర్తు చేశారు. గ్రామస్తులంతా కలిసి ఎండోమెంట్లో విలీనం చేయగలి గితే అభివృద్ధి పనులు జరిగే అవకాశం ఉంటుందని చెప్పారు. అందరు కలిసి వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకొని ఆలయాన్ని దేవాదాయశాఖ అధీనంలోకి తీసుకురావాలని అన్నారు. గ్రామస్తుల పనితీరు ఎంతో అభినందనీయమే కాకుండా ఇతర ప్రాంతాల వారికి స్ఫూర్తి దయకంగా నిలుస్తుందని చెప్పడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదనిమంత్రి పేర్కొన్నారు. ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూసే కన్నా ప్రజలు ఎక్కడికక్కడ తమవంతుగా మంచి నిర్ణయాలు తీసుకొని ఇలాంటి కార్యక్రమాలను చేపట్టాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డా. శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పిటిసి జి.లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి గణేష్ కుమార్, నాయకులు రాజేశ్వర్‌రావు, సంతోష్ రెడ్డి, బి.శంకర్, గాళ్ళరాములు, బిచ్చులి నరసింహులు, నాగరాజు, ఆర్ఎంపీ రామకృష్ణ, బట నరసింహ, ఉపసర్పంచ్ శివాని, శ్రీనివాస్, వెంకటేష్‌గౌడ్, అరికెర సవరప్ప ,గంజి గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**ఉప్పునుంతల ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** పియం శ్రీజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పునుంతల లో సైన్స్ సర్కిల్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత పెంపొందించడమే లక్ష్యంగా పలు విజ్ఞాన పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి పాఠశాల ప్రాంగణాన్ని విజ్ఞానోత్సవ వాతావరణంతో కళకళలాడించారు. పాఠశాల రాజస్వ ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో క్విజ్ పోటీలు, సైన్స్ టాలెంట్ టెస్ట్‌లద్వారా విద్యార్థుల ప్రతిభను వెలికితీశారు. సైన్స్ – మానవాళి అభివృద్ధి అనే అంశంపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించగా, విద్యార్థులు తమ ఆలోచనలను స్పష్టంగా వ్యక్తపరచి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్ ప్రయోగశాల పరికరాల ప్రదర్శన విద్యార్థులకు ప్రాయోగిక విజ్ఞానం పై ఆసక్తిని పెంచిం ది. అలాగే వైజ్ఞానిక పుస్తక ప్రదర్శన ద్వారా కొత్త విషయాలు తెలుసుకునే అవకాశాన్ని కల్పించారు. సైన్స్ డ్రాయింగ్ పోటీల్లో విద్యార్థులు వివిధ రకాల డయా గ్రామ్స్, ఆవిష్కరణలను చిత్రాల రూపంలో ప్రదర్శించి తమ సృజనాత్మకతను చాటుకున్నారు. అనంతరం జరిగిన సాంస్కృతికకార్యక్రమాల్లో సైన్స్ ప్రాముఖ్యతను ప్రతిబింబించే నృత్యాలు, ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సివి రామన్ వంటి మహానుభావుల స్ఫూర్తితో విద్యార్థులునూతన ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ప్రయోగ పూర్వక అభ్యసనం ద్వారానే సైన్స్‌పై నిజమైనఆసక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సైన్స్ ఉపాధ్యాయులు పోకలసతీష్, చంద్రశేఖర్, బిల్కిస్, రాజు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. వారు ప్రయోగాల విశిష్టతను వివరించి విద్యార్థుల్లో విజ్ఞాన చైతన్యాన్నిపెంపొందించారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు నీలశ్రీధర్, పోకలసతీష్, శ్యాంసుందర్ గౌడ్, అజ్మతుల్లా, శ్రీనివాసులు, మల్లారెడ్డి, లక్ష్మణ్, గోపి, శ్యామలగౌరి, బిల్కిస్, కల్పన, కవిత, రాజవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. విజ్ఞానోత్సవంతో విద్యార్థుల్లో శాస్త్రీయఆలోచనా ధోరణిని పెంపొందించి, భవిష్యత్తు ఆవిష్కరణలకు పునాది వేస్తుందనే ఆశాభావాన్ని నిర్వాహకులు వ్యక్తం చేశారు.

## ప్రభుత్వాలు శాశ్వతం కాదు

(మొదటి పేజీ తరువాయి)

డివిజన్ అధికారిపల్లె శ్రీనివాసులు, అచ్చంపేట సీఐ నాగరాజు ఆధ్వర్యంలో పోలీసులు ఆందోళన కారులను అరెస్టు చేసి ఆందోళన కార్యక్రమాన్ని విరమింప జేశారు. దీంతో పోలీసులకు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మధ్య కొంత వాగ్వాదం తో పాటు పోలీసులపై మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు విరుచుకుపడ్డారు.

## దేశ అభివృద్ధికి సైన్స్ వెన్నుముక

(మొదటి పేజీ తరువాయి)

ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో డాక్టర్లు, ఇంజనీర్ల సంఖ్య పెరిగిందని, అయితే సీవీరామన్ లాంటి శాస్త్రవేత్తల కొరత ఉందని అన్నారు. విద్యార్థులు బాగా చదివి పరిశోధనలు చేసి నూతన ఆవిష్కరణలతో గొప్పశాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. అంతకుముందు సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం చిన్నారులు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ ను తిలకించి వంటకాలను రుచిచూశారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సుదర్శన్ రెడ్డి, సైన్స్ అధికారి బాను ప్రకాష్, ఎయంవో రాజేంద్రకుమార్, సూపరింటెండెంట్ నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రైవేట్‌పాఠశాలలరాష్ట్ర సంయుక్తకార్యదర్శిరాజేష్, పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఉమాదేవి, ప్రిన్సిపాల్ సాజీవ్, కృష్ణ వేణి, రిషి స్కూల్‌కరస్పాండెంట్ సూరజ్, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.

## అండర్ పాస్‌ను ఏర్పాటు చేయండి

### ఎంపీ డీకే అరుణను కలిసిన రాయపల్లి సర్పంచ్

**రాజాపూర్ ఫిబ్రవరి28 ప్రభాతవార్త:** రాజాపూర్ మండల పరిధిలోని ముదిరెడ్డిపల్లి గ్రామ జాతీయ రహదారి వద్ద బ్రిడ్జి నిర్మిస్తున్నందున ముదిరెపల్లి స్టేజి వద్ద అండర్ పాస్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం రాయపల్లి గ్రామ సర్పంచ్ కిష్టారం గాయత్రి మల్లేష్‌గౌడ్, ఉప సర్పంచ్ పాలెం ప్రవీణ్‌గౌడ్ తదితరులు ఎంపీ డీకే అరుణను కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే రాయపల్లి గ్రామంలో సీసీ రోడ్లు నిర్మాణం కోసం కృషి చేయాలని ఎంపీ డీకే అరుణకు విన్నవించిన్నట్లు వారు తెలిపారు. ఎంపీ డీకే అరుణమ్మను కలిసిన వారిలో మాజీ వార్డు సభ్యులు మహేష్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ రాయపల్లి గ్రామ అధ్యక్షుడు భాస్కర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

